# 35

# మార్చదగిన రాజు

## యూదా రాజైన సిద్కియా

## (2 రాజులు 24:17-25:7)

నేను ఆలోచించిన దానికంటె నా స్నేహితురాలు ఆలోచించిన ప్రశ్న ప్రాముఖ్యమైనదన్న విషయంపై నేనామెతో విభేదించినప్పుడు ఆమె పరిహాస్యంగా, నాతో “కాయ్ రోపర్,” నీవు చాలా చంచలుడివి (wishy-washy) నీవు దేని మీద నిలబడవు!” అన్నది. నేను కూడ ఎగతాళిగా, “నేను కూడ ఒక దానిమీద నిలబడ్డాను! నేను చంచలత్వము (wishy-washiness) మీద నిలబడతాను!” అన్నాను.

యూదా చివరి రాజులలో చివరివాడు మరియు ఇరవైయ్యవవాడు అయిన క్రీ.పూ. సుమారు 597-586 మధ్య పరిపాలించిన సిద్కియా ఈ విధంగా వర్ణించబడతారు. అతడు కేవలం “చంచలత్వము” (wishy-washiness) పైనా నిలబడ్డాడు; అది “అతను బలములో లేక ప్రవర్తనలో; అనిశ్చయముగా ఉన్నాడు”[1] అతడు “బలహీనుడు మరియు అటుఇటు ఊగిసలాడే రాజు”[2] అతడు మార్పుచందదగినవాడు, ఇటుఅటు చలించువాడు మరియు అస్థిరమైనవాడు. యేసు ప్రభువు “యుగాలకు బండ”[3] అయితే, సిద్కియా గాలికి కొట్టుకు పోయే చెత్తలాంటివాడు.

అతని మార్చదగిన స్వభావాన్ని ప్రతిబింబించే సిద్కియా జీవితములో మూడు సంగతులు పరిశీలన చేద్దాము. అతడు పరిపాలిస్తున్న సమయములో రెండు విషయాలు మారలేదన్న సంగతి గమనించండి, మరియు అతని “మారెడు గుణము”ను గూర్చి మనమేమి నేర్చుకొనగలమో ఆలోచన చేద్దాము.

### హిజ్కియా జీవితములో మారిన మూడు సంగతలు

#### అతని పేరు

మొదటి, అతని పేరు మార్చబడినదని మనం తెలుసుకొంటాము. యెహోయాకీము మరణించిన తరువాత, యెహోయాకీను రాజై మూడు నెలలు మాత్రమే పరిపాలించాడు (2 రాజులు 24:6, 8). నెబుకద్నెజరు యెరూషలేమును ముట్టడించినప్పుడు, పట్టణాన్ని కాపాడుటకు అతడు కప్పము చెల్లించాడు. అయినప్పటికి, అతడు అతనితో మరికొందరు బబులోను చెరకు కొనిపోబడ్డారు (2 రాజులు 24:14-16). తరువాత మనం, “మరియు బబులోను రాజు అతని పిన తండ్రియైన మత్తన్యాకు సిద్కియా అని మారుపేరు పెట్టి అతని స్థానమందు రాజుగా నియమించెను” (2 రాజులు 24:17) అని చదువుతాము. ఈ పేరుకు అర్థం “యెహోవా (నా) నీతి” సిద్కియాకు ఎలాంటి సంబంధం లేకుండానే అతని పేరు మార్చబడినది, అయినప్పటికి, ఆ మార్పు, అస్థిరమైన అతని జీవిత ప్రవర్తనను ముందుగా సూచిస్తున్నాట్లుంది.

**అతని రాజభక్తి**

రెండవది, బబులోను రాజుపట్ల సిద్కియాకు ఉన్న రాజభక్తి మార్చబడినది. 2 రాజులు 24:20బి ప్రకారం, "బబులోను రాజుమీద సిద్కియా తిరుగబడెను" (చూడు యిర్మీయా 52:2). సిద్కియా తిరుగుబాటును గురించి దినవృత్తాంతముల గ్రంథకర్త, "దేవుని నామమునుబట్టి తన చేత ప్రమాణము చేయించిన నెబకద్నేజరు రాజు మీద అతడు (సిద్కియా) తిరుగుబాటు చేసెను" (2 దినవృత్తాంతములు 36:13ఎ) అని సిద్కియా తిరుగుబాటును గూర్చి వ్రాశాడు.

యూదా చివరి రాజులనైన నలుగురు రాజుల దినములలో, దేవుని ప్రజలు ఎప్పుడూ స్వతంత్రముగా లేరు. గొప్ప రాజ్యాలైన ఐగుప్తు మరియు బబులోనులు పాలస్తీనా ప్రాంతముపై అధికారము కొరకు యుద్ధం చేస్తూ ఉండేవారు. ఈ పోటీలో మొదట ఐగుప్తు విజయం సాధించింది, అందుకని ఐగుప్తు రాజైన ఫరోనెకో, ఒక యూదా రాజును (యెహోయాహాజు) తొలగించి మరొక రాజును (యెహోయాకీము) సింహాసనముపై ఉంచాడు. తరువాత బబులోనీయులు అవకాశాన్ని పొందారు. మనకిలా చెప్పబడినది, "బబులోను రాజు ఐగుప్తు నదికిని యూఫ్రటీసు నదికిని మధ్య ఐగుప్తురాజు వశమున నున్న భూమియంతటిని పట్టుకొనగా ఐగుప్తురాజు ఇకనెన్నటికిని తన దేశము విడిచి బయలుదేరుట మానెను" (2 రాజులు 24:7). అప్పటినుండి, యూదా బబులోనుకు లోబడి ఉంటుంది.

బబులోను రాజు సాధారణముగా దయగలవాడు. వారు జయించిన రాజ్యము ఎంతకాలం కప్పము (సంవత్సరపు పన్నుకు సమానము) చెల్లిస్తుందో అంతకాలము వారు ఆ రాజ్యాన్ని ఆ రాజులే పరిపాలించుకొనుటకు అనుమతి ఇచ్చేవారు. అయినప్పటికి, ఒక దేశము కప్పము చెల్లించుటకు ప్రయత్నిస్తూ, బబులోను అధిపతులకు ఎదురు తిరిగినట్లయితే, అప్పుడు బబులోను సైన్యము ఆ దేశము మీదికి వచ్చి, ఆ పన్ను చెల్లించు దేశాన్ని తిరిగి తన ఆధీనములోనికి తెచ్చుకొనుటకు ఎంత ప్రతికారం అవసరమో అంతవరకు నాశనం చేస్తుంది.

యూదా రాజులు చాలాకాలము బబులోను పరిపాలనను అంగీకరించుటకు విముఖత చూపినట్లు కనిపిస్తుంది. వారు కప్పము చెల్లించుటకు ప్రయత్నిస్తున్నప్పుడు/లేక వారు సరిపడబలం సంపాదించాము అనుకొన్నప్పుడు (లేక వారి కంటె బలవంతులైన వారితో సంబంధంపెట్టుకొన్నప్పుడు), బబులోను సైన్యాన్ని అడ్డుకోగలము అనుకొన్నప్పుడు, వారు ఎదురు తిరుగేవారు. యూదా రాజుల కాలములో యూదా రాజ్యము క్షీణిస్తున్న దినాలలో అలాంటి తిరుగుబాటులు మూడు సంభవించాయి. ప్రతిసారి, బబులోనువారు వచ్చి, దానిని లోబరచుకొని చెరపట్టు కొన్నవారిని తిరిగి బబులోనుకు తీసుకొనిపోయేవారు. దేశాంతరముకు పంపు మొదటి సంఘటన క్రీ.పూ. 605లో జరిగినది. అప్పుడు దానియేలు, హనన్యా, మిషాయేలు మరియు అజర్యా (షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో అని కూడ పిలువబడ్డారు) తో కలిపి ఇతరులు చెరకు తీసుకొనిపోబడ్డారు (దానియేలు 1:1–7). రెండవది క్రీ.పూ. 597లో జరిగినది, అప్పుడు యెహెజ్కేలు మరియు అనేక వేలమంది ఇతరులు బబులోనుకు తీసుకొని పోబడినారు (2 రాజులు 24:10–16; యెహెజ్కేలు 1:1–3). మూడవది క్రీ.పూ. 586లో జరిగినది, అప్పుడు నెబుకద్నెజరు దేశాన్ని జయించి, యెరూషలేమును మరియు దేవాలయమును నాశనము చేసి, పేదవారిని తప్ప మిగతా అందరిని బబులోనుకు తిరిగి తీసుకొని పోయినాడు (2 రాజులు 25:1–21).

యూదా చివరి నాశనం, "సిద్కియా బబులోను రాజు మీద తిరుగబడినప్పుడు" (2 రాజులు 24:20బి) సంభవించింది. అతడు, ఐగుప్తునుండి బబులోనుకు వ్యతిరేకముగా తనకు సహాయం వస్తుందని ఆలోచించి ఎదురు తిరిగాడు (యెహెజ్కేలు 17:15). అతడు భంగపడ్డాడు (యెహెజ్కేలు 17:17); మరియు ప్రవక్తయైన యెహెజ్కేలు ప్రమాణమును తప్పినందుకు అతనినిలా నిందించాడు.

> యెవనితో తాను చేసిన నిబంధనను భంగము చెసెనో, యెవడు తన్ను రాజుగా నియమించెనో ఆ రాజునొద్దనే బబులోను పురములోనే అతడు మృతి నొందునని నా జీవము తోడు ప్రమాణము చేయుచున్నాను; ... తన ప్రమాణము నిర్లక్ష్యపెట్టి తాను చేసిన నిబంధనను భంగము చేసెను, తన చెయ్యి యిచ్చియు ఇట్టి కార్యములను అతడు చేసెనే, అతడు ఎంత మాత్రమును తప్పించుకొనడు. ఇందుకు ప్రభువైన యెహోవా యిలాగు సెలవిచ్చుచున్నాడు - అతడు నిర్లక్ష్యపెట్టిన ప్రమాణము నేను చేయించినది గదా, అతడు రద్దుపరచిన నిబంధన నేను చేసినదే గదా, నా జీవముతోడు ఆ దోషశిక్ష అతని తల మీదనే మోపుదును (యెహెజ్కేలు 17:16-19).

సిద్కియా నిబంధనను, బబులోను రాజుతో చేసిన ఒప్పందమును మీరాడు (వచనము 16); అలా చేయటంలో అతడు దేవునితో కూడ నిబంధనను మీరాడు (వచనము 19). ఎందుకు? ఎందుకంటె, ఇశ్రాయేలీయులతో దేవుని నిబంధన, ఆయన ప్రజలు ప్రమాణాలను నిలుపుకోవాలని ఆజ్ఞాపించింది (లేవీయకాండము 19:12 చూడుము).

ఇశ్రాయేలు రాజులు తరచుగా గాలివాటపు సంబంధాలు మార్చుతూ సాంప్రదాయ రాజకీయ అధికారపు ఆట ఆడకూడదని నిరోధించబడ్డారు. వారెప్పుడైనా ఒక నిబంధన లేక ఒప్పందం చేసినప్పుడు వారు దానిని పాటించవలసిన అవసరం ఉంది! సిద్కియా ఆ నియమాన్ని మీరాడు; అతడు దేవుని నామమును ప్రమాణము చేసి - బబులోనుతో సంబంధాన్ని ప్రతిజ్ఞ చేసి - ఆ తరువాత దానిని మీరాడు. కాబట్టి, అతడు ప్రవక్తల ద్వారా నిందించబడ్డాడు మరియు అతని దేశము నాశనమయింది.

## దేవుని ప్రవక్తకు అతని ప్రతిస్పందన

మూడవది, ప్రవక్తయైన యిర్మీయా పట్ల సిద్కియా ప్రవర్తన తరచుగా మారింది. అతని పరిపాలన అంతటిలో ప్రవక్తపట్ల అతని వైఖరి ఒకే విధముగా నిలిచియుండగా, పరిస్థితులను బట్టి యిర్మీయాపట్ల అతని ప్రవర్త మారుతూ వచ్చింది.

(1) *అతడు యిర్మీయా యొక్క సహాయం కొరకు పంపించాడు.* యిర్మీయా 21, ప్రకారము, యూదా బబులోనియులు యుద్ధం చేస్తున్నప్పుడు, బబులోనీయులు విరమించుకొనేలా యిర్మీయా దేవుని వేడుకోవాలని, సిద్కియా యిర్మీయా యొద్దకు దూతలను పంపించాడు. యిర్మీయా, యూదా నాశనాన్ని గురించి మరియు యెరూషలేము ప్రజలు తమ జీవితాలను కాపాడుకొనుటకు నెబుకద్నెజరుకు లొంగిపోవాలని భయపెట్టి సందేశములో ప్రతిస్పంధించాడు (యిర్మీయా 21:19). సిద్కియా కోరుకొన్నటువంటి సహాయాన్ని యిర్మీయా అతనికి అందించలేదు.

(2) *అతడు యిర్మీయాను ఖైదు చేశాడు.* యిర్మీయా 32:1-5లో సిద్కియా యిర్మీయాను ఖైదు చేశాడు, "యిర్మీయా యూదా రాజు మందిరములోనున్న చెరసాల ప్రాకారములో

ఉంచబడెను," అతనికి ప్రవక్త సందేశం నచ్చలేదు కాబట్టి అలా చేశాడు; యెరూషలేము నాశనమవుతుందని మరియు తానే బబులోనుకు చెరగొని పోబడతాడని యిర్మీయా ప్రకటించటం అతనికి నచ్చలేదు.

(3) *అతడు యిర్మీయాను విడిచిపెట్టాడు.* యిర్మీయా అబద్ధముగా నిందింపబడి చెరసాల గోతిలో ఖైదు చేయబడ్డాడు, సిద్కియా అతనిని బయటకు తీయించాడు (యిర్మీయా 37:15-17). రాజు ప్రవక్తనుండి ప్రోత్సాహకరమైన మాట పొందాలని చూచాడు కాని అలాంటిదేది పొందలేదు. యిర్మీయా విన్నపము వినిన తరువాత, సిద్కియా, యిర్మీయాను ఇంతకుముందున్న గోతిలోనికి పంపించక "బందీ గృహ శాలలో ఉంచాడు" (యిర్మీయా 37:18-21).

(4) *అతడు యిర్మీయాను గోతిలో వేయుటకు అనుమతించెను.* బబులోనీయులకు లోంగిపొమ్మని యిర్మీయా ప్రజలకు ఆజ్ఞాపించినప్పుడు, ఆ దేశపు నాయకులలో కొందరు, అతడు యూదా సైనీకులను నిరుత్సాహ పరుస్తున్నాడని నిందించి అతడు చంపబడాలని చెప్పారు. సిద్కియా వారితో "అతడు మీ వశముననున్నాడు, రాజు మీకు అడ్డము రాజాలడని" (యిర్మీయా 38:1-5) చెప్పాడు. ప్రవక్త నీళ్లులేని బురదగల గోతిలోనికి దింపబడ్డాడు (యిర్మీయా 38:6), అతడు రక్షింపబడక పోయినట్లయితే, నిశ్చయముగా అతడక్కడ మరణించి యుండేవాడు.

(5) *యిర్మీయా ఆ గోతినుండి రక్షించుటకు అతడు ఏర్పాటు చేశాడు.* కూషీయుడైన ఎబెద్మెలెకు, యిర్మీయా జీవితమును కాపాడమని రాజును అడిగినప్పుడు, ప్రవక్తను గోతిలోనుండి తీయుటలో సహాయము చేయుటకు రాజు ముప్పై మంది మనుష్యులను ఇచ్చుట ద్వారా ప్రతిస్పందించాడు (యిర్మీయా 38:7-13). సిద్కియా సహాయముతో ఎబెద్మెలెకు యిర్మీయా జీవితాన్ని కాపాడాడు.

(6) *అతడు తన భవిష్యత్తును గూర్చి యిర్మీయా నుండి రహస్యముగా మాట పొందాడు.* అతడు యిర్మీయాకు కబురు చేసి, దేవుని సందేశాన్ని నాకు వినిపించు, నేను నిన్ను నిశ్చయముగా చంపను మరియు నీ ప్రాణమును తీయజూచు వారి చేతులకు నిన్ను అప్పగింపను అని వాగ్దానం చేశాడు (యిర్మీయా 38:14-16). ప్రవక్త, సిద్కియా బబులోను రాజునకు లొంగిపోయినట్లయితే, తన్ను, తన దేశాన్ని, తన ఇంటివారిని కాపాడు కొంటాడని, తిరస్కరించిన యెడల అపహాస్యము చేయబడి నిందింపబడతాడు మరియు పట్టణము అగ్నితో కాల్చివేయబడుతుందని (యిర్మీయా 38:17-23) అని చెప్పుట ద్వారా ప్రతిస్పందించాడు. వారిద్దరూ మాట్లాడుకొన్నది ఇతరులెవరికి తెలియజేయవద్దని రాజు యిర్మీయాను కోరాడు (యిర్మీయా 38:24-28).

(7) *అతడు యిర్మీయా మాట వినలేదు.* యిర్మీయా 38లో రాజు ప్రవక్త సలహాకొరకు చూచినప్పటికి, అతడు ఆ మాటలు వినడని యిర్మీయాకు తెలుసు (యిర్మీయా 38:14, 15). అంతకు ముందటి వచనము ఈ సంగ్రహాన్ని కలిగి ఉంది: "అతడైనను [సిద్కియా], అతని సేవకులైనను, దేశప్రజలైనను యెహోవా ప్రవక్తయైన యిర్మీయా చేత సెలవిచ్చిన మాటలను లక్ష్యపెట్టలేదు" (యిర్మీయా 37:2).

యిర్మీయాతో సిద్కియా సంబంధం ఎందుకు మారుతూ ఉంది? ప్రవక్తతో అతని వ్యవహారాలలో ఎంతో సందిగ్దత ఎందుకుంది? అతని సలహా అడుగునంతగా

యిర్మీయాను అతడు గౌరవించినప్పటికి, రాజు అతని సందేశాన్ని వినలేదు. యిర్మీయాను చంపాలనుకొన్నవారికి సహకరించాడు, అయినా మరల అతనిని రక్షించుటకు సహాయం చేశాడు. అతడు అతనిని చెరసాలలో వేశాడు, మరల గోతినుండి బయటకు తీశాడు. ఎందుకు?

ఈ ప్రశ్నకు అనేక జవాబులు ఇవ్వవచ్చును. మొదట, సిద్కియా యిర్మీయాను ప్రవక్తగా గుర్తించి గౌరవించాడు, కాని అతని సందేశం రాజుకు నచ్చలేదు. కాబట్టి, అతని మాట వినుటకు తిరస్కరించాడు.

రెండవది, అతడు కష్టకాలములో బలహీన రాజు. బబులోనీయులు యెరూషలేమును ముట్టడించి దేశాన్ని నాశనం చేస్తామని బెదిరిస్తున్నారు. దానికి తోడు, సిద్కియా యువకుడు (అతడు రాజైనప్పుడు ఇరవై ఒక సంవత్సరాల వాడు; 2 రాజులు 24:18). యిర్మీయాను చంపజూచిన ధనవంతులు, మరియు అధికారము కలిగిన అధిపతులతో పోల్చుకోంటె, తారతమ్యముగా ఇతడు అనుభవశూన్యుడు. “రాజు మీకు అడ్డము రాజాలడు” (యిర్మీయా 38:5) అని అతడు చెప్పినప్పుడు, సత్యము చెబుతున్నానని అతడనుకొని ఉంటాడు.

మూడవది, సిద్కియాకు ధైర్యములేదు. ప్రధాన సమస్య ఏమంటే, నిజాయితి ప్రక్కన నిలబడుటకు కేవలం అయిష్టత చూపుటయే. యౌవనము, అనుభవలేమి, మరియు ప్రతికూల పరిస్థితులు సిద్కియా చర్యలు క్షమింపనేరవు. ఇన్ని సవాళ్ళతో కూడుకొన్న రాజు, ఎడతెగకుండ ప్రవక్తమాట వింటూ, ప్రవక్త చేత ప్రోత్సాహింపబడుతుండాలి మరయు యిర్మీయాను కాపాడాలి కాని అతనలా చేయలేదు.

## సిద్కియా జీవితములో మార్చబడని రెండు సంగతులు

### యూదా యొక్క విధి

సిద్కియా పాలనలో మారిన సంగతులన్నిటిలో, రెండు సంగతులు మారలేదు. మొదటిది, యోషీయా సంస్కరణ కార్యాలకు బదులు, దేవుడు యూదా నాశనమును గూర్చి తన మనస్సు మార్చుకొనలేదు (2 రాజుల 23:26, 27). సిద్కియాకు, యూదాకు యిర్మీయా సందేశము ఎప్పుడూ ఒకేలా ఉండేది: రాజ్యము బబులోనీయుల చేత జయింపబడుతుంది. ఒకే ఒక ప్రశ్నేమంటే, బబులోను రాజుకు లొంగిపోయినట్లయితే, పట్టణము మరియు ప్రజలు బ్రతికియుండేవారు?

### సిద్కియా దుష్టత్వము

రెండవది, సిద్కియా తన దుష్ట మార్గములను మార్చుకోలేదు – “యెహోయాకీము యొక్క చర్య అంతటి చొప్పున సిద్కియా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను” (2 రాజులు 24:19). సిద్కియా దేవునికి ఎప్పుడైనా విధేయత చూపాడని మనము నమ్మునట్లు – చేయుటకు, బైబిలు సిద్కియా గూర్చి అలాంటిదేమి చెప్పలేదు. ఈ ఒక్క విషయంలో సిద్కియా ఒకే విధంగా ఉన్నాడు: అతడు విడువకుండుటవలన, నెబుకద్నెజరు చేత పట్టుబడ్డాడు, మరియు బబులోనులో మరణించుటకు కొనిపోబడక ముందు గ్రుడ్డివాడుగా చేయబడ్డాడు (2 రాజులు 25:6, 7). స్పష్టంగా, ఒకే ఒక విషయంలో సిద్కియా మార్పు లేకుండా ఉన్నాడు, అది దేవునికి విధేయత

చూపుటకు తిరస్కరించుటలో! తన పాపానికి అతడు భయంకరమైన మూల్యం చెల్లించాడు, మరియు అలాగే అతను పరిపాలించిన దేశం!

**ముగింపు**

సిద్కియా మీదికి, యూదా మీదికి శిక్ష రాబోతుందని యిర్మీయా ఎడతెగకుండ ప్రవచించాడు, అయినప్పటికి, అతను చిన్న మిణుకు మిణుకు మను ఆశను పెట్టుకొన్నాడు: ప్రజలు మారుమనస్సు పొందినట్లయితే, – దేశము దేవుని వైపునకు మరల తిరిగినట్లయితే, "దాని పెల్లగింతుననియు, విరుగ గొట్టుదుననియు, నశింపజేయుదుననియు ఏదోయొక జనమును గూర్చిగాని రాజ్యమును గూర్చిగాని నేను చెప్పియుండగా ఏ జనమును గూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనము చేయుట మానిన యెడల నేను వారికి చేయనుద్దేశించిన కీడును గూర్చి సంతాపపడుదను" (యిర్మీయా 18:7, 8) అని అతడు ప్రవచించిన నాశనం నుండి అవి రక్షింపబడతాయి. మనం మారుమనస్సు పొందితే దేవుడు కనికరపడతాడు! ప్రవక్త అతనిని హెచ్చరిస్తూ ఉన్నాడు, కాని సిద్కియా అతని మాట వినలేదు.

## మన కొరకు పాఠాలు

**దేవుడు – మార్పు**

మన జీవితాలలో కొన్ని భాగాలు మార్పు చెందనివి! మనమందరం మరణిస్తాము (మనం జీవించి యుండగా యేసు ప్రభువు రాకపోయినట్లయితే), మరియు మన మందరము తీర్పు తీర్చబడతాము (హెబ్రీయులకు 9:27). మంచి చెడుల వివేకం తెలుసుకొను వయస్సు వచ్చిన ప్రతివారు పాపం చేస్తారు (రోమీయులకు 3:23). పాప ఫలితంగా ఆత్మీయ మరణం సంభవిస్తుంది, ఎందుకంటె, "పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు 6:23).

*దేవుడు మార్పు చెందనివాడు.* ఆయన "... జ్యోతిర్మయుడు ... ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనమువలన కలుగు ఏ చాయయైనను లేదు" (యాకోబు 1:17; చూడు మలాకీ 3:6; సంఖ్యాకాండము 23:19). ఆయన స్వభావము ఎప్పటికి మారదు. ఆయన ప్రేమా స్వరూపి మరియు పరిశుద్ధుడు కూడ. ఆయన కృపగల దేవుడు మరియు న్యాయాధిపతియైన దేవుడు కూడ. ఆయన మానవులను యేసు క్రీస్తు ద్వారా రక్షణను అందించుటకు సరిపడునంతగా ప్రేమిస్తున్నాడు (యోహాను 3:16), అయితే, ఆయన ఉగ్రత పశ్చాత్తాపపడనివారిని నాశనం చేస్తాడు (నిర్గమకాండము 34:6, 7; హెబ్రీయులకు 10:31).

*దేవుడు మనం మారాలని ఎదురు చూస్తున్నాడు.* కనీసం ఒక పద్ధతిలో మనం మార్పులేని వారము: బలహీనుడు మరియు నిశ్చయత లేని సిద్కియా[4] వలెగాక, మనలను రక్షించిన దేవుడైన యెహోవాకు, మార్పు చెందని, విశ్వాస పాత్రులముగా నిలిచి ఉండాలి. ఒక వేళ అది మరణమైనా మనం విశ్వాసంగా ఉందాము (ప్రకటన 2:10; మత్తయి 24:13). "... స్థిరులను, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి"

(1 కొరింథీయులకు 15:58) అని పౌలు చెప్పినట్లుగా, మనముండాలి, కొన్ని మార్గాలలో మనం మార్పు చెందాలి.

భౌతికంగా, మానసికముగా, సాంఘీకంగా మరియు ఆత్మీయంగా – మనమెంత మంచిగా ఉండగలమో అంత మంచిగా అయ్యేవరకు మనకు మనం సహ తృప్తిపడకూడదు. మన జీవితంలో అన్ని విషయాలలో ఎదుగుటకు ప్రయాసపడాలి. అతి ప్రముఖ్యమైన సంగతేమంటె, మనం పాపము చేసినప్పుడు మనం మారవలసిన అవసరం ఉంది. అలాంటి మార్పునే "మారు మనస్సు" అంటారు (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30; 8:22). మన పాపముపట్ల విచారము మరియు మన విచారము నీతిగా జీవించుటకు నిశ్చయించుకొను ఫలితాన్నిచ్చుట మారుమనస్సులో చేరి ఉంటుంది.

*మారుమనస్సును గూర్చి మన నిర్ణయం ఏమిటి?* దేవుడు మనలను స్వేచ్ఛాచిత్తము గలవారిగా అనుమతిస్తాడు; మనం విధేయులం కావాలని బలవంత పెట్టడు, అయితే ఆజ్ఞలకు లోబడవలెనా, అక్కరలేదా అని ఎన్నుకొనుటకు మనకు అనుమతి నిస్తాడు. మనం సాతానును అనుసరిస్తే మనం శిక్షింపబడుతాము. మనం పాపమునుండి మారుమనస్సు పొంది ఆయనకు విధేయత చూపినట్లయితే, ఆయన మనలను రక్షిస్తాడు. మనం మారుమనస్సు పొందుటకు ఇష్టపడాలి. తన పాప మార్గములను మార్చుకొనుటకు నిరంతరం, మొండిగా తిరస్కరించిన సిద్కియావలె మనమెప్పుడూ ఉండకూడదు.

---

సూచనలు

[1]*The American Heritage Dictionary,* 4th ed. (2001), s.v. "wishy-washy." [2]Dayton Keesee, "Zedekiah: A Weak & Wavering King," in "Jeremiah, 5," *Truth for Today* (March 2001): 3-6. [3]A. M. Toplady, "Rock of Ages," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [4]Dayton Keesee, "Zedekiah: A Weak & Wavering King," in "Jeremiah, 5," *Truth for Today* (March 2001): 3-6.